క్లుప్తంగా

భగవద్గీత పఠనంతో విశ్వశాంతి



భగవద్గీతపై ప్రచారం నిర్వహిస్తున్న ప్రబోధానంద భక్త మండలి సభ్యులు

కుప్పంరూరల్: భగవద్గీత పఠనంతోనే విశ్వ శాంతి సాధ్యమని ప్రబోధానంద భక్త మండలి కుప్పం ప్రతినిధి కృష్ణ అన్నారు. ఆదివారం కుప్పం పట్టణంలోని ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్‌లో ప్రబోధానంద రచించిన పుస్తక ప్రతులపై ప్రచారం నిర్వహించారు. భగవద్గీత పఠనం తోనే జ్ఞానం, శాంతి సాధ్యమన్నారు. కార్యక్ర మంలో ప్రకాష్, కృష్ణారెడ్డి, మంజునాథ్, నాగరాజు, శరవణ, ఇందిర, రాధ, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



క్రీడాకారులతో మాట్లాడుతున్న కౌన్సిలర్ హఫీజ్

కుప్పం: మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డులో మహాశివరాత్రి సందర్భంగా వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. శనివారం రాత్రి శివరాత్రి జాగరణ పురస్కరించుకుని ఆ వార్డు కౌన్సిలర్, రెండో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ ఆధ్వర్యంలో పోటీల్లో గెలుపొందిన వారికి రూ.4 వేలు మొదటి బహుమతి, రూ.2 వేలు రెండో బహుమతి, మూడో బహుమతి రూ.వెయ్యి గెలుపొందిన జట్లకు ఆయన అంద జేశారు. మొదటిస్థానంలో నిలిచిన మోడల్ కాలనీ జట్టు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పలువురికి నివాళి



మృతదేహం వద్ద నివాళులు అర్పించిన పావనిగౌడ

వి.కోట: మండలంలోని చల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రామచం ద్రప్ప తండ్రి వెంకటస్వామి, ఎర్రినాగేపల్లికి చెందిన అశోక్ తండ్రి జయప్ప ఆదివారం మృ తి చెందారు. విషయం తెలిసి ఎమ్మెల్యే సతీ మణి పావనిగౌడ ఆయా గ్రామాలకు వెళ్లి మృ తులకు నివాళులు అర్పించారు. పార్టీ తరఫున అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యు లకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాల గురునాథ్, జూనియర్ కళాశాల కమిటీ చైర్మన్ అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కవులకు సన్మానం

పుంగనూరు: పట్టణంలోని తెలుగు భాషపై అభిమానంతో పలు రచనలు చేస్తున్న కవులకు గంగవరం మండలంలోని ప్రైవేటు కళాశాలలో సన్మానం నిర్వహించారు. ఆదివారం అంతర్జా తీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరిం చుకుని పట్టణానికి చెందిన సాల్వరాజు సతీ ష్‌కుమార్, హసీనాబేగం, గంగులమ్మ, వహీద రహిమాన్, గాయత్రిదేవిని తెలుగుసాహిత్య సంస్కృతి వ్యవస్థాపకులు తులసీనాథంనా యుడు, పుష్ప దంపతుల ఆధ్వర్యంలో సన్మానించారు.

తారకరత్న మృతి బాధాకరం

కుప్పం: సినీనటుడు నందమూరి తారకరత్న మృతి పట్ల ఎమ్మెల్సీ భరత్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 23 రోజుల అనంతరం ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా కుప్పంకు వచ్చిన ఆయన గుండెపోటుకు గురికావడం శోచనీయమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

సైంటిఫిక్ పరీక్షకు 4,500 మంది హాజరు



కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పుంగనూరు: ఈ.అబ్యాస్ అకాడమీ హైదరా బాద్ వారిచే కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లెవల్-2 పరీక్షలు ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇలాంటి సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థుల్లో మానసిక దృఢత్వం పెంపొందడానికి ఎంతో ఉపయోగపడ తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కేం ద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 4500 మం ది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. విజేత లైన విద్యార్థులకు ఈనెల 23న గుంటూరులో జరిగే కార్యక్రమంలో నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

గిరిజా సమేతుడిగా కాలభైరవుడు

- హరోం హరా అంటూ రథంలాగిన అశేష భక్తవాహిని
- కిటకిటలాడిన శివాలయాలు
- వేడుకగా కోనేటిరాయుని ఆలయంలో కల్యాణోత్సవం
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు



భక్తులతో కిటకిటలాడుతున్న కట్టకింద శివాలయం



శివాలయంలో టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటున్న మహిళలు

బైరెడ్డిపల్లె : గిరిజా సమేతుడిగా పరమశివుడు భక్తు లను కటాక్షించారు. బ్రహ్మరథంపై శివపార్వతుల ఉత్సవమూర్తులను దర్శించుకుని భక్తులు తన్మ యత్వం పొందారు. హరహర మహాదేవా.. అం టూ మండలంలోని కోట్రీపల్లె సమీపంలో వెలసిన శ్రీ కాలభైరవేశ్వరస్వామి ఆలయంలో రథోత్సవం రమణీయంగా సాగింది. మహాశివరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆదివారం కాలభైరవేశ్వరుడి ఆల యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన బ్రహ్మర థంపై గిరిజా సమేత శ్రీ కాలభైరవేశ్వరస్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయం ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసింది. అలాగే మండలంలోని నెల్లిపట్ల వీరభద్రస్వామి ఆలయం లో పూలగెరిగె మెరవణి చేపట్టారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

రొంపిచెర్ల: మండలంలోని కట్టకింద శివాలయం, ఓంకారేశ్వరస్వామి, మోటుమల్లెల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహా శివరాత్రి సంద ర్భంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సిద్ధ పూజను వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆలయాల్లో జరిగిన అభిషేకాలు, పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు మునిరాజ శర్మ వేద మం త్రాలతో పూజలు నిర్వహించి, ప్రసాదాలను పం పిణీ చేశారు. కట్టకింద శివాలయంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భక్తులకు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. ఆల యాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ శ్రీనివాస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కోటా వెంకటరమణ, శ్రీనివాసులు, కిశోర్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

వేడుకగా కోనేటిరాయుని కల్యాణం

గంగవరం: మండలంలో టీటీడీ అనుబంధ ఆల యమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కీలపట్ల శ్రీ కోనేటిరా యస్వామి ఆలయంలో ఆదివారం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీకోనేటిరాయ స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక కల్యాణ వేదికపై కొలువుదీర్చారు. వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం కంకణ ధారణ, యజ్ఞోపవీతనం, మాంగళ్య పూజ తదితర క్రతువు లను పూర్తి చేసి కల్యాణాన్ని ఘనంగా నిర్వహిం చారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కోనేటిరాయ స్వామి వారికి మహామంగళ హారతులను సమరి ్పంచారు. భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వీక్షించారు. ఆలయ అధికారులు భక్తు లకు పట్టువస్త్రాలను పంచిపెట్టారు. కార్యక్రమం లో ఆలయ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర, భక్తులు పాల్గొ న్నారు.

వేడుకగా సీతమ్మగుట్ట తిరునాళ్ల

సదుం: మండలంలోని సీతమ్మగుట్ట వద్ద ఆది వారం తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. సీతమ్మ, శివాలయం, ఆంజనేయస్వామి, వినాయ కస్వామి ఆలయాల్లో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆల యాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో వీరభద్రస్వామి పూజలు

పుంగనూరు: పట్టణంలోని ప్యాలెస్ ఆవరణలో శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ఆదివారం ఉదయం పూజలు నిర్వహించారు. అలాగే వీర శైవలింగాయితుల ఆధ్వర్యంలో వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి, అగ్నిగుండ మహోత్సవం నిర్వహించారు. వీరభద్రస్వామి అలంకరణలో కులగురువు భక్తులు అగ్నిగుండంలో దిగి నడిచి వెళ్లారు. అలాగే అనేకమంది భక్తులు ఉపవాస దీక్షలతో జాగరణ చేశారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

గుడుపల్లెలో..

గుడుపల్లె: మల్లప్పకొండపై వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. భక్తులు శని వారం రాత్రి జాగారం ఉండి ఆదివారం ఉదయాన్నే ఉపవాసాలు వదులుతూ స్వామివా రిని దర్శనం చేసుకున్నారు. అనంతరం శివపార్వ తుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పట్టువస్త్రా లతో అలంకరించి ఆలయం చుట్టూ మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఆలయ ఆవర ణలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.



బైరెడ్డిపల్లె: కాళభైరవేశ్వరస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు



గంగవరం: కోనేటిరాయుని కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారికి అలంకరణ



సదుం: శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు





పుంగనూరు: విశేషాలంకరణలో కాశీవిశ్వేశ్వరస్వామి, అగ్నిగుండంలోకి దిగుతున్న కులగురువు భక్తులు



గుడుపల్లె: ముస్తాబైన శివపార్వతులు

నేడు సచివాలయ కన్వీనర్ల శిక్షణా కార్యక్రమం

రామకుప్పం: మండలంలోని సచివాలయ కన్వీ నర్లు, గృహసారథులకు స్థానిక స్త్రీశక్తి భవనంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మం డల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు బైరెడ్డిపల్లె ఎం పీపీ మొగసాల రెడ్డెప్ప పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎం పీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు హాజరు కావాలన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మం డల కన్వీనర్ బుల్లెట్ దండపాణి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గం టల నుంచి స్థానిక ఎస్‌ఎల్‌వీ కల్యాణ మంటపం లో జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. అన్ని పంచాయతీల నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

వి.కోటలో..

వి.కోట: పట్టణంలోని ఏకే కల్యాణ మండపం ఆవరణలో నూతనంగా ఎంపికైన గృహసార థులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ఎమెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో ప్రత్యేక సమా వేశం నిర్వహించనునట్లు ఎంపీపీ యువరాజు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ కార్య క్రమానికి నాయకులు, కార్యకర్తలు కావాలని సూచించారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలో నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లతో నేడు సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కీలపట్ల క్రాస్‌లోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ఉంటుం దన్నారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ ఈ సమావేశా నికి హాజరై గ్రామాల్లో నిర్వహించాల్సిన బాధ్యత లపై దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమా నికి అంతా తప్పక హాజరు కావాలన్నారు.

సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- నిషేధిత జాబితా నుంచి 7 గ్రామాల తొలగింపు
- కరెంటు సర్వీసులకు తొలగిన అడ్డంకులు
- ఎమ్మెల్యే వెంకటేగౌడ



పెద్దపంజాణి : మండలమీట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



గంగవరం: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: వర్షాలు సమృద్ధిగా కురవడంతో పల్లెల్లో ఎక్కడ చూసినా పంటపొలాలు పచ్చద నంతో కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే వెంక టేగౌడ తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప అధ్యక్ష తన జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరి గింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపంజాణి, చలమంగ ళం, కరసనపల్లి, పెద్దవెలగటూరు, నిడిగుంట, చామనేరు, ముదరంపల్లి రెవెన్యూ గ్రామాల్లో ఇకపై బోర్లు వేసుకోవడానికి, కరెంటు సర్వీసులు మంజూరుకు ఎటువంటి నిషేధం ఉండదన్నారు. గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వొ ద్దని, ప్రజాసమస్యలకు ప్రభుత్వ అధికారులు పెద్దపీట వేసి ఆదుకోవాలని సూచించారు. అనం తరం శాఖల వారీగా అధికారులు వారి ప్రగతి నివే దికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుష్మకీర్తి, మండల కన్వీనర్ భాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు రహం తుల్లా, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరినాథ్, తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీఓ టి.శ్రీనివాస విశ్వనాథ్, ఎంఈఓ హేమలత, ఏఈ నందకుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను గౌరవించాలి

గంగవరం: ఎన్నికల్ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యం లో ఏం మాట్లాడలేని పరిస్థితి అని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరమణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేగౌడ ఎలక్షన్ కోడ్‌ను అనుసరించి ప్రసంగించారు. ఏవైనా సమస్యలు ఉంటే కాగితంపై రాసివ్వాల ని, తరువాత పరిష్కరిస్తామని సూచించారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు





శాంతిపురం: ఉభయదేవేరీలు శ్రీదేవి, భూదేవీ సమేత శ్రీవారు, ప్రత్యేక అలంకరణలో శివపార్వతులు

శాంతిపురం: మండలంలోని దండికుప్పం, అబక లదొడ్డి వద్ద ఉన్న పురాతన శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీ సోమేశ్వరస్వామి ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అబకలదొడ్డి సోమేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి శివపార్వతులను పుష్పపల్లకిపై అధి ష్ఠించి పురవీధుల్లో ఊరేగించారు. దండికుప్పం కొం డపై ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శివ రాత్రి తరువాత రోజు ప్రత్యేక పూజలు నిర్వహిం చడం ఆనవాయితీ. అందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించి తిరుప్పావై సేవ, ప్రాకారోత్సవం, కోనేటి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు బారులుతీరారు. వైష్ణవులు కూడా శివరాత్రి వేడుకలను జరుపుకుని, తరువాత రోజు హరిహ రుల భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం ఈ ప్రాం తంలో శతాబ్దాల నుంచి ఆనవాయితీగా కొనసాగు తోంది.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



పుంగనూరులో చత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న హిందూ జనజాగరణ సమితి సభ్యులు

పుంగనూరు: చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలోని మొదలియార్ల ఫంక్షన్‌హా ల్‌లో ఘనంగా నిర్వహించారు. హిందూ జనజాగ రణ సమితి అధ్యక్షుడు పరమేష్, గంగాధర్, హరి, వెంకటేష్, సాయి తదితరులు ముందుగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శివాజీ సేవలను వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బండి బాలు, రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి ఎన్‌హెచ్ అంబులెన్స్



పూతలపట్టు: మండలంలోని తేనేపల్లి హైవే టోల్‌ప్లాజా వద్ద కేంద్ర ప్రభుత్వం (నేషనల్ హైవే వారు) ఎన్‌హెచ్ అంబులెన్సును ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగితే 1033కు కాల్ చేస్తే అంబులెన్సు సేవలు వినియోగించు కోవచ్చని చెప్పారు. ఈ అంబులెన్సు టోల్ ప్లాజా నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో ఎక్కడ ప్రమాదం జరిగినా సేవలందిస్తుందని డ్రైవర్ ప్రసన్న కుమార్ తెలిపారు.

మృత్యుంజయేశ్వరుడి సేవలో నిత్యానందరెడ్డి



అరబిందో ఫార్మసీ చైర్మన్ నిత్యానందరెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

చౌడేపల్లె: స్థానిక బజారు వీధిలో వెలసిన శ్రీ అభీష్ట మృత్యుంజయేశ్వరస్వామివారిని అరబిందో ఫార్మసీ చైర్మన్ నిత్యానందరెడ్డి దర్శించుకున్నారు. ఆయన సోదరుడు ప్రసాద్ రెడ్డి, మేనల్లుడు ఉమా మహేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆది వారం ఆయన ఆలయానికి విచ్చేశారు. వీరిని ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర దీక్షితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో చైర్మన్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి శేషవస్త్రం కప్పి పవిత్ర తీర్థ ప్రసాదాలను అందజేశారు. అర్చకులు ఆలయ విశి ష్టత, చరిత్రను వారికి వివరించారు. అలాగే పుణ్యక్షే త్రమైన బోయకొండ గంగమ్మను దర్శించు కున్నారు. వీరిని ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ నారా యణ సత్కరించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, సుబ్రమణ్యం రాజు, తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో మయానసేవ ఉత్సవం



అమ్మవారికి అమావాస్య పూజలు



బొమ్మసముద్రంలో తీర్చిదిద్దిన రుద్రుడి ప్రతిమ

గుడిపాల: భక్తిశ్రద్ధలతో మయానసేవ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. మండలం లోని బొమ్మసముద్రం గ్రామంలో ఆదివారం అంకా లపరమేశ్వరి ఆలయంలో విశేషపూజలు నిర్వహిం చారు. మూలస్థానంలో ఉన్న అమ్మవారికి అభిషేకం నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. మధ్యాహ్నం అమ్మవారిని ఊరేగిం చారు. అనంతరం శ్మశానంలో రుద్రుడిని మట్టితో తీర్చిదిద్దారు. బొమ్మసముద్రంలో ఉన్న దుర్గాలమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు నిర్వహిం చారు. మహిళలు పిండివంటలను రుద్రుడికి నైవేద్యంగా సమర్పించారు. నరహరిపేట చెక్‌పోస్ట్ వద్ద భద్రకాళమ్మ ఆలయంలో అమావాస్య పూజ లను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మ వారికి ఊంజల్‌సేవ నిర్వహించారు.



అంకాలపరమేశ్వరి అమ్మవారి ఊరేగింపు

దేశాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఎస్వీయూ వీసీ రాజారెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్ : దేశాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర కీలకమని ఎస్వీయూ వీసీ కె.రాజారెడ్డి తెలి పారు. అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) తొలి రాష్ట్ర మహాస భలు ఆదివారం ఎస్వీయూ సెనేట్ హాలులో నిర్వహిం చారు. ఇందులో వీసీ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ మేథో సమాజ ఆవిర్భావంతోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమ న్నారు. ఆ దిశగా అధ్యాపకులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకంతో ఎస్వీయూలో అమలుచేస్తున్నట్లు తెలిపారు. యూజీసీ సభ్యుడు శివరాజ్ మాట్లా డుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్య మైన విద్యతో పాటు ఉపాధిని కల్పించాలన్న ఆశ యంతోనే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని వివరించారు. ఏబీఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్య దర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ విదేశీ ఆచారాలు, సం ప్రదాయాలతో మన సంస్కృతి, సంప్రదాయా లకు భంగం కలిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏబీఆర్ఎస్ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ నారాయణలాల్ గుప్తా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు పెరగడంతోపాటు అభివృద్ధిలో ముం దుకు దూసుకెళ్లడంలో అవసరమైన నైపుణ్యం కలి గిన విద్యార్థులను తయారుచేయడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. మహాసభలో జీ-20 నాయకత్వం, అధ్యాపకుల విలువలు, ఉన్నత విద్యాసంస్థల్లో అధ్యాపకుల సమస్యలు-వాటి పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. మహాసభల కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ విజయాదిత్య, వైవీ. రామిరెడ్డితో పాటు వివిధ వర్సిటీల నుంచి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.